

సీఎం కేసీఆర్‌కు స్వాగతం పలుకుతున్న ఎంపీలు నామా, రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు, బీఆర్‌ఎస్ వైరా ఎమ్మెల్యే అభ్యర్థి మదన్‌లాల్



సభాస్థలంలో గిరిజనుల సంప్రదాయ నృత్యం



ప్రజాగాయకుడు ఏపూరి సోమన్న బృందం ధూం ధాం..



సభాస్థలి వద్ద మహిళల ఉత్సాహం




సభా స్థలి వద్ద ఏర్పాటు చేసిన కందాళ సైకత శిల్పం





మాట్లాడుతున్న సీఎం కేసీఆర్



సీఎం కేసీఆర్‌కు స్వాగతం పలుకుతున్న మంత్రి అజయ్

- బీఆర్‌ఎస్ శ్రేణుల్లో రెట్టించిన ఉత్సాహం
- జై కేసీఆర్... జై బీఆర్‌ఎస్ అంటూ మారుమోగిన నినాదాలు
- సభకు స్వచ్ఛందంగా తరలివచ్చిన ప్రజలు

# జన పరవళ్ల పాలేరు

## జాతరను తలపించిన గులాబీ సభ

### సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ గ్రాండ్ సక్సెస్







పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం జీళ్ల చెరువులో శుక్రవారం నిర్వహించిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ 'జన' పరవళ్లు తొక్కింది. దారులన్నీ సభా ప్రాంగణానికి బారులు తీయడంతో బీఆర్‌ఎస్‌పై ఉన్న అభిమానం ఉవ్వెత్తున ఎగసిపడింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సీఎం తొలి ఎన్నికల ప్రచార సభ కావడంతో నియోజకవర్గంలోని మారుమూల ప్రాంతాలతోపాటు పొరుగు నియోజకవర్గాల నుంచీ బీఆర్‌ఎస్ శ్రేణులు, ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చారు. సీఎం రాక సందర్భంగా సభా ప్రాంగణాన్ని సర్వహంగులతో ముస్తాబు చేయడం.. గులాబీ జెండాలు, భారీ ఫ్లెక్సీలు, కటౌట్లు ఏర్పాటు చేయడం.. దీనికి జనం తోడు కావడంతో సభా స్థలం జాతరను తలపించింది. సీఎం కేసీఆర్ సభ మధ్యాహ్నం ఒంటి గంటకు ప్రారంభంకావాల్సి ఉండగా.. రెండు గంటలు ఆలస్యం కావడంతో తరలివచ్చిన జనమంతా ఎండను సైతం లెక్క చేయకుండా ఓపికతో ఎదురుచూసి.. శ్రద్ధగా సీఎం ప్రసంగం విన్నారు. సభా ప్రాంగణం కిక్కిరిసిపోవడంతో రోడ్లపై ప్రజలు ఎక్కడికక్కడే నిలిచి ప్రసంగం వినేందుకు ఆసక్తికనబరిచారు.. సీఎం కాంగ్రెస్, బీజేపీ నేతలపై చేసిన విమర్శలకు ప్రజలు చప్పట్లు కొట్టారు. కేరింతలు కొట్టారు.. ఈలలు వేశారు. సభ విజయవంతం కావడంతో బీఆర్‌ఎస్ శ్రేణుల్లో రెట్టించిన ఉత్సాహం నెలకొన్నది. సభ ఆద్యంతం 'జై కేసీఆర్... జై బీఆర్‌ఎస్' నినాదాలతో కొనసాగింది.

- ఖమ్మం, అక్టోబర్ 27 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

## సభ హైలెట్స్

కూసుమంచి/ఖమ్మం రూరల్, అక్టోబర్ 27: సభా ప్రాంగణం పక్కనే పార్కింగ్ ప్రదేశాలు ఉండడంతో నాలుగు మండలాల నుంచి వాహనాల్లో వచ్చిన ప్రజలకు నడక ప్రయాస తప్పింది.

- ఉదయం 11 గంటల నుంచే సభాస్థలికి భారీగా ప్రజలు, నాయకులు రావడం ప్రారంభమైంది.
- సభాప్రాంగణానికి వచ్చే మార్గాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలు తెలుపుతూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, స్వాగత తోరణాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.
- సభా స్థలికి కుడివైపు ఏర్పాటు చేసిన ఆర్ట్ గ్యాలరీ, ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకించేందుకు ప్రజలు, నాయకులు ఆసక్తి కనబరిచారు.
- సైకత శిల్పి బాలాజీ వరప్రసాద్ ఇసుకతో చెక్కిన సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే కందాళ శిల్పాలు చూపరులను ఆకర్షించాయి.
- డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్ ఆధ్వర్యంలో కోయ కళాకారులు ప్రదర్శించిన సంప్రదాయ నృత్యం అందరినీ ఆకట్టుకున్నది.
- వందలాది మంది వలంటీర్లు సభకు విచ్చేసిన ప్రజలకు తాగునీరు అందించారు.
- ప్రజాగాయకుడు ఏపూరి సోమన్న బృందం ఆలపించిన పాటలు ప్రజలను ఉర్రూతలూగించాయి.
- మధ్యాహ్నం సరిగ్గా 3.05 గంటలకు బీఆర్‌ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ హెలిక్యాప్టర్ హెలిప్యాడ్‌కు చేరుకున్నది. ఆయనకు మంత్రి పువాడ అజయ్‌కుమార్, ఎంపీలు నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు, ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి పుష్పగుచ్ఛాలు ఇచ్చి స్వాగతం పలికారు.
- మధ్యాహ్నం 3.25 గంటలకు సీఎం కేసీఆర్ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. సుమారు 20 నిమిషాల పాటు ఆయన ప్రసంగం కొనసాగింది. ఆయన ప్రసంగానికి ప్రజల నుంచి విశేష స్పందన వచ్చింది. తిరిగి 3.53 గంటలకు సీఎం కేసీఆర్ హెలికాప్టర్‌లో మహబూబాబాద్‌లో జరుగనున్న సభకు బయల్దేరి వెళ్లారు.
- 'రైతు బంధు కావాలా..? వద్దా..? దళితబంధు కావాలా..? వద్దా..? 24 గంటల కరెంట్ కావాలా? వద్దా..?' అని సీఎం కేసీఆర్ సభావేదిక నుంచి అడిగినప్పుడు ప్రజలు పెద్ద ఎత్తున చేతులు ఎత్తి 'కావాలి..' అని స్పందించారు.
- జిల్లా కమిషనరేట్ పరిధిలోకి రాకముందు జిల్లా ఎస్పీగా సేవలందించిన షెహనవాజ్ ఖాసీం సీఎం సెక్యూరిటీ ఆఫీసర్‌గా సభకు విచ్చేశారు. ఆయన సభకు విచ్చేసిన ప్రజాప్రతినిధులు, నాయకులను ఆప్యాయంగా పలుకరించారు.
- ఎమ్మెల్యే కందాళ పని తీరుపై సీఎం కేసీఆర్ మాట్లాడిన ప్రతిసారి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున 'జై కందాళ' అని నినదించారు.

## సీఎం కేసీఆర్‌కు స్వాగతం పలికిన నేతలు

కూసుమంచి, అక్టోబర్ 27 : కూసుమంచి మండలం జీళ్లచెరువులో శుక్రవారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు వచ్చిన సీఎం కేసీఆర్‌కు హెలీప్యాడ్ వద్ద రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పార్లమెంటరీ పక్ష నేత, ఎంపీ నామా నాగేశ్వరరావు, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, వైరా ఎమ్మెల్యే రాములునాయక్, స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. సీఎం వెంట ఎమ్మెల్సీలు సిరికొండ మధుసూదనాచారి, దేశపతి శ్రీనివాస్ ఉన్నారు. సీఎం సెక్యూరిటీ అధికారి షెహనవాజ్ ఖాసీం, సీపీ విష్ణు ఎస్ వారియర్, ఏసీపీలు బస్వారెడ్డి, రామానుజం, గణేశ్, సారంగపాణి బందోబస్తు నిర్వహించారు. 400 మంది పోలీసులతో సీఎం సభకు బందోబస్తు నిర్వహించారు.



సీఎం కేసీఆర్‌కు ఘన స్వాగతం పలుకుతున్న పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి

### వేదికపైకి స్వాగతం పలికిన కందాళ కుటుంబ సభ్యులు


సీఎం వేదికపైకి రాగానే ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి సతీమణి విజయమ్మ, కుమార్తెలు దీపిక, దీప్తి, అల్లుడు సురేందర్‌రెడ్డి ఆయనకు స్వాగతం పలికారు. జడ్పీ వైస్ చైర్‌పర్సన్ మరికంటి ధనలక్ష్మి, ఆత్మ చైర్మన్ రామసహాయ బాలకృష్ణారెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, ఎంపీపీలు బెల్లం ఉమ, బానోత్ శ్రీనివాస్, వజ్జా రమ్య, బోడా మంగీలాల్, జడ్పీటీసీలు ఇంటూరి బేబీ, వరప్రసాద్, పార్టీ వివిధ మండలాల వేముల వీరయ్య, బెల్లం వేణుగోపాల్, ఉన్నం బ్రహ్మయ్య, పాషబోయిన వీరన్న, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులను వేదిక మీద సీఎంకు పరిచయం చేశారు.



కేసీఆర్‌కు తిలకం దిద్దుతున్న కందాళ కుమార్తె దీపిక




సభకు తరలివచ్చిన జన తరంగం



సీఎం కేసీఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న వైరా ఎమ్మెల్యే రాములునాయక్




సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 'కేసీఆర్ కిట్ నమూనా'



జీళ్లచెర్వులో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్ వద్ద కోలాహలం



సభాప్రాంగణంలో బీఆర్‌ఎస్ శ్రేణుల ఆనంద హేల



సభకు తరలివస్తున్న గులాబీ మహిళా సేన